ముదురుతున్న ఎండలు..
పెరుగుతున్న నీటి ట్యాంకర్ల అవసరాలు

-చుక్కనీరు రాల్చని బోర్లు..
నీటి అవసరాలు తీరక అవస్థలు

హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త

మహానగరంలో రోజురోజుకు నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. ఎండలు మండిపోతుండడం ఇందుకు ప్రధాన కారణం. నీటి అవసరాలు తీరడం కోసం ప్రజలు జలమండలి అధికారులను ఆశ్రయిస్తున్నారు. ఎండలు ముదరడం, భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతుండడంతో నీటి అవసరాలు తీరడం ఇబ్బందికరంగా మారింది. జలమండలి తాగునీటి నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నప్పటికి సరిపోకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఇండిపెండెంట్ గృహాల పరిస్థితి ఇలా ఉంటే అపార్ట్‌మెంట్‌లు, వాణిజ్య సముదాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. నల్లా కనెక్షన్‌లు లేని వారి పరిస్థితి చెప్పనవరం లేదు.

పెరుగుతున్న నీటి ట్యాంకర్‌ల అవసరాలు...

ఎండలు మండిపోతుండడంతో నీటి అవసరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లు,వ్యాపారా సముదాయాలు, హోటల్‌లు, హాస్టల్‌లు నిత్యం నీటి అవసరాలు తీర్చుకోడానికి వాటర్ ట్యాంకర్‌లపై ఆధారపడుతున్నారు. నిత్యం వేలాధిగా జలమండలి వాటర్ ట్యాంకులు బుక్ చేసుకుంటున్నారు. నల్లా కనెక్షన్‌లు లేనివారు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్‌లపూ ఆధారపడుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోలో కాలనీలు, బస్తీలకు జలమండలి రోజు విడిచి రోజు నగర శివారు ప్రాంతాలలో నాలుగైదు రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా కొనసాగుతోంది. అయితే గ్రేటర్ పరిధిలో జలమండలి సరఫరా చేసే నీరు తాగునీటి అవసరాలకు ఉప యోగిస్తుంటారు. వాడుక నీటి అవసరాలకు సాధారణంగా బోరుబావులపై ఆధారపడుతుండడం సాధారణ విషయం. అయితే ఎండలు మురుతుండడంతో భుగర్భ జలాలు అడుగంటుతున్నాయి. కొన్ని అపార్ట్‌మెంట్‌లలో అర్థరాత్రి బోరు వేసుకుంటే తప్ప నీరు లభించని పరిస్థితి తెల్లరితే చుట్టుపక్కల వారు బోర్లు వేసుకుంటారు. దీంతో ఉన్న కొద్దిపాటి నీరు కూడా లభించని పరిస్థితి. ఇలాంటి పరిస్థితిలో జలమండలి, ప్రైవేట్ నీటి ట్యాంకర్‌లపై ఆధారపడుతున్నారు. దీంతో వాటర్ ట్యాంకర్‌లకు డిమాండ్ పెరిగిపోయింది. గత మార్చి ప్రారంభంలో వాటర్ ట్యాంకర్‌ల బుకింగ్ కేవలం 5వేలలోపే ఉండగా మార్చి చివరి నాటికి అది 8వేలకుపైగా చేరింది. ఏప్రిల్, మే నెలలో వాటర్ ట్యాంకర్‌ల బుకింగ్ 13వేలకు చేరింది. జలమండలి బుకింగ్ చేసుకున్న 24 గంటల వ్యవధిలోనే వాటర్ ట్యాంకర్‌లను అందజేస్తోంది. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, నీటీ సరఫరాలో జరిగే చిన్నచిన్న అంతరాయల వల్ల కొన్ని గంటలు ఆలస్యం అయినప్పటికి నీటి సరఫరా మాత్రం జరగుతోంది. ప్రైవేట్ నీటి ట్యాంక్‌లకు భారీగా డిమాండ్ పెరిగింది.

ఎండుతున్న బోర్లు... అడుగంటుతున్న జలాలు...

గ్రేటర్‌లో నీటి అవసరాలు నానాటికి పెరుగుతోంది. నీటి అవసరాలు తీరక ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, కుంటలు ఉన్న పరిసర ప్రాంతాలలో ఉన్న బోరుబావులలో నీరు సంవృద్ధిగా అందుతున్నప్పటికి కుంటలు, చెరువులు లేని ప్రాంతాలలో మాత్రం నీరు అడుగంటుతోంది. దాదాపు వెయ్యి అడుగుల లోతు ఉన్న బోరుబావుల్లో కూడా నీరు రావడం లేదు. ముఖ్యంగా ఎత్తైన ప్రాంతాలైన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో భూగర్భ జలాలు అందకపోవడం, బోర్లు ఎండిపోవడంతో జలమండలిపై ఈ ప్రాంతవాసులు ఆధారపడుతున్నారు. ఆపార్ట్‌మెంట్‌ల వాసులు, హాస్టల్‌లు అధికంగా ఉండే అమీర్‌పేట్, కొండాపూర్, మాధాపూర్, కేపీహెచ్‌బీ లాంటి ప్రాంతాల్లో నీటి అవసరాలు తీరకపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్‌లపై ఆధారపడుతున్నారు. ఆయా ప్రాంతాలోని వారు నీటి ట్యాంకర్‌లను అధికంగా బుక్ చేసుకుంటున్నారు. వేసవి వచ్చిందంటేనే నీటి ట్యాంకర్‌లకు డిమాండ్ పెరుగుతోంది. వేసవిలో నగరంలోని అనేక ప్రాంతాలలో బోర్లు వట్టిపోవడం సర్వసాధారణంగా మారిపోయింది.

పెరుగుతున్న ఇంకుడు గుంతల ఆవశ్యకత....

వేసవి కాలం వచ్చిందంటేనే గ్రేటర్ పరిధిలోని అనేక ప్రాంతాలలో బోర్లు వట్టిపోవడం, వేల అడుగుల లోతు ఉన్నా చుక్కనీరు రాల్చని బోర్లు అనేకం. లక్షల రూపాయలు వెచ్చించి వేసిన బోరుబావులు నాలుగైదు నెలల పాటు నీరు లేక జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి అవస్థలు పడేవారు ఎంతోకొంత పరిష్కారంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. లక్షల రూపాయల ఖర్చుతో బోర్లు వేసుకునే వారు కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడితే ఇంకుడు గుంతల ఏర్పాటు పూర్తవుతుందని, అధికారుల సూచనలు పాటించక ఇంకుడు గుంగల ఏర్పాట్లు లేకపోవడం వల్లే భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వర్షాకాలంలో టెర్రస్‌పై పడే వర్షనీటిని ఒడిసి పడితే ఇన్ని సమస్యలు ఉండవని పేర్కొంటున్నారు.

హైదరాబాద్ వార్త

ఉప్పల్ క్రికెట్ స్టేడియం దగ్గర
బ్లాక్ టికెట్ల దందా!

ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద బ్లాక్‌లో టిక్కెట్లు విక్రయిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు దృశ్యం

-రూ. 10 వేల టికెట్ ఏకంగా రూ.లక్ష.. పట్టించుకోని పోలీసులు

ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియం దృశ్యం. (ఫైల్ పోటో)

ఉప్పల్, మే 21 ప్రభాతవార్త :

ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద బ్లాక్ టికెట్ల మాఫియా రెచ్చిపోయింది. ఐపిఎల్ క్రేజ్‌ను ఆసరాగా చేసుకుని యధేచ్ఛగా బ్లాక్ టిక్కెట్ల దందా సాగించింది. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్డేడియం గేట్ నెం.2 వద్ద గురువారం కొందరు వ్యక్తులు టిక్కెట్లు విక్రయిస్తుండగా పోలీసులు .రూ. 10 వేల టికెట్‌ను రూ.లక్ష వరకు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. స్టేడియం గేట్ నంబర్2 వద్ద రహస్యంగా సాగుతున్న దందాను పట్టుకునేందుకు పోలీసులు మఫ్టీలో ఉన్నప్పటికి నిందితులు తప్పించుకున్నారు. మరి కొందరు పట్టుబడినట్లు సమాచారం. బెంగళూరు, హైదరాబాద్ మ్యాచ్ టికెట్ల అమ్మకాల వెనుక పెద్ద ఎత్తున దందా నడిచిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సీజన్‌లో నగరంలో ఇదే చివరి మ్యాచ్ కావడం, దానికి తోడు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి బరిలోకి దిగుతుండటంతో అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఈ క్రేజ్‌ను సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ క్యాష్ చేసుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.సాధారణంగా రూ. 950 గా ఉండే కనీస టికెట్ ధరను ఏకంగా రూ. 1,950కి పెంచేయడమే కాకుండా, సౌత్ స్టాండ్ కార్పొరేట్ బాక్స్ టికెట్ ధరను రూ. 30 వేల నుండి ఒకేసారి రూ.45 వేలకు పెంచేశారు. దీనివల్ల సామాన్య క్రికెట్ ప్రేమికులకు మ్యాచ్ చూసే అవకాశం పూర్తిగా దూరమైంది. ఇంత భారీగా ధరలు పెంచినా సరే, మ్యాచ్ చూడాలనుకున్న ప్రేక్షకులు ఆన్‌లైన్‌లో బుకింగ్స్ తీవ్ర నిరాశే ఎదురైంది. జొమాటో డిస్ట్రిక్ట్ యాప్‌లో జరిగిన ఆన్‌లైన్ టికెట్ సేల్స్ ప్రక్రియ ఇప్పుడు అనేక అనుమానాలకు దారితీస్తోంది. గత శుక్రవారం సాయంత్రం ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు ప్రారంభించిన కేవలం నిమిషాల వ్యవధిలోనే సోల్డ్ ఆవుట్ బోర్డు ప్రత్యక్షం కావడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

రూ. 10 వేల టికెట్ ఏకంగా రూ.లక్ష.. :

ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం మొత్తం సామర్థం 39 వేల సీట్లు. ఇందులో విఐపిలు, అధికారులకు ఇచ్చే ఉచిత కాంప్లిమెంటరీ పాసులు కాకుండా సుమారు 30 నుండి 32 వేల టికెట్లు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కానీ, ఆన్‌లైన్ సేల్స్ ప్రారంభం కాగానే దాదాపు 3 లక్షల మందిని క్యూలో చూపించి, అసలు టికెట్లు బుక్ చేసుకునే లోపే వేలాది టికెట్లు కంటికి కనిపించకుండా మాయమైపోయాయి. ఈ టికెట్ల మాయం వెనుక తెరవెనుక పెద్ద దందా నడిచిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కంటితుడుపుగా ఆన్‌లైన్ బుకింగ్స్ ఓపెన్ చేసి, అభిమానులను బురిడీ కొట్టించి మెజారిటీ టికెట్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్‌లో అసలు సాధారణ ప్రజలకు ఎన్ని టికెట్లు అందుబాటులో ఉంచారు, ఇప్పటివరకు ఎన్ని టికెట్లు అమ్ముడయ్యాయి అనే పూర్తి వివరాలను సన్‌రైజర్స్ యాజమాన్యం బయటపెట్టకుండా దాచడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అసలు ధర రూ.950గాగా ఉన్న సాధారణ టికెట్లను బ్లాక్ లో రూ. 10 వేల నుండి రూ. 20 వేల వరకు అమ్ముతుండగా, రూ. 10 వేల విలువైన కార్పొరేట్ బాక్స్ టికెట్లను ఏకంగా రూ.1 లక్ష వరకు విక్రయించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. కాగా గురువారం రాత్రి వరకు పోలీసు లు తాము ఎవరిని అదుపులోకి తీసుకోలేదని వివరణ ఇచ్చారు. స్టేడియం వద్ద బ్లాక్ టిక్కెట్ల దందాపై తమకు సమాచారం లేదని చెప్పడం కొసమెరుపు.

రాంకీ నిర్వాకంపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

-తెలంగాణ సొమ్మును రాంకీ ఆంధ్రకు దోచిపెడుతోంది
-పార్టీలకతీతంగా ఎంఎంసిని అభివృద్ధి చేయాలి
-అధికారులు ప్రజా సమస్యలపై స్పందించాలి : ఎంపి ఈటల రాజేందర్
-రాంకీ చెబుతున్నది ఒకటి చేస్తున్నది మరొకటి : పట్నం మహేందర్‌రెడ్డి
-అందరి సహకారంతో అభివృద్ధి సాధిద్దాం : కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్, పట్నం మహేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త:

పార్టీలకతీతంగా మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో అభివృద్ధి చేద్దామని స్థానిక పార్లమెంట్ సబ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. రాంకీ చెబుతున్నది ఒకటి చేస్తున్నది మరొకటిలా ఉందని, ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని శాసన మండలిలో ప్రబుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. నాగోల్‌లో గురువారం నిర్వహించిన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై సమీక్షలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి హాజరుకాగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాంకీకి ప్రతీ ఏటా రూ.30 కోట్ల ఆదాయం వస్తున్నా అగ్రిమెంట్ ప్రకారం ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఎంపి, ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జవహర్‌నగర్ పరిసరాల ప్రాంతంలోని దుర్గంధం మేధ్చల్ నియోజకవర్గం మొత్తానికి విస్తరించిందని, ప్రజలు కనీసం జీవించే పరిస్థితిలో లేరని వారు మండిపడ్డారు. భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై తాగునీటి కలుషితంతో నిరుపేద ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. రాంకీ సంస్థ ప్రజలకి ఇచ్చిన మాట తప్పిందని, వసతులను కల్పించకుండా నిధులను దొచుకొని పక్క రాష్ట్రం ఏపీలో ఖర్చు పెడుతుందని ఆరోపించారు. జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ మీద ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్‌లు, సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సమీక్షలో పాల్గొన్న రాంకీ సంస్థ ప్రతినిధులను నిలదీశారు. అసలు రాంకీ సంస్థను నిషేదించాలని ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రబుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాంకీ సంస్థను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఆలస్యం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అఖిల పక్ష సమావేశంలో నిర్ణయించి చర్యల కోసం సీఎం కు నివేదిక అందజేస్తామన్నారు. దేవేందర్‌గౌడ్ మంత్రిగా ఉన్నప్పటినుండి తాను జవహర్‌నగర్ సమస్యలు చూస్తున్నానని, తాను మంత్రిగా ఉన్నప్పుడు పలుసార్లు పర్యటించమన్నారు.ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ నుంచి ప్రజలను కాపాడుదామన్నారు.మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధుల కొరత ఉందని కొన్ని శాఖలు సక్రమంగా పనిచేయడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చే వర్షాకాలంలో వరదలు రాకుండా ప్రజలను కాపాడాలని అందుకు అధికారులు వెంటనే ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. అభివృద్ధి కోసం తమ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. జవహర్ నగర్ సమస్యపై తాము విసిగిపోయామని ఎమ్మె ల్యే మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న రాజీవ్ గాందీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఖైరతాబాద్, మే 21, (ప్రభాతవార్త): స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ తెలంగాణ సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఖైరతాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి విజయ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా యువతకు అవకాశాలు కల్పించడం, సమాచార సాంకేతిక రంగానికి పునాదులు వేయడం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి ఎన్నో సంస్కరణలను రాజీవ్ గాంధీ తీసుకొచ్చారని కొనియాడారు. పి విజయ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

సందేశాత్మకం అందరూ మంచివారే కానీ.. నాటిక

ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

అందరూ మంచివారే కానీ ... నాటకంలో ఒక దృశ్యం

నాంపల్లి, మే 21 ప్రభాతవార్త : కుటుంబంలోని అందరూ మంచివారే కానీ ఆ మంచివాళ్లు చేసిన తప్పులే మహా విపత్తులకు కారణమవుతాయని నిరూపిస్తున్న గొప్ప సందేశాత్మక నాటకం అందరూ మంచివారే కానీ ... అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి తెలిపారు. రసరంజని హైదరాబాద్ వారు ప్రతినెలా నాటకం-ప్రేక్షకుడికి వినోదం, నటుడికి ఆనందం-అదే మాబాట, మామాట నినాదంతో గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శించిన అందరూ మంచివారే కానీ... నాటకం ఆహుతులైన అశేష ప్రేక్షకులను ఆలోచింపజేసింది. జరుగుల రామారావు రచన దర్శకత్వంలో, మానవత-యడ్లపాడు (పల్నాడు జిల్లా) వారి నిర్వహణలో ప్రదర్శించిన ఈ సందేశాత్మక నాటకంలో ప్రధానపాత్రల్లో ఆర్.రాజేశ్వరి, ఎస్ఎస్. పూజిత, ఎం.పద్మారావు, ఎన్.సూర్య. జరుగుల రామారావు ఆయా పాతల్లో సహజం అద్భుతంగా నటించి ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో మెప్పించి హర్షద్వానాలతో ప్రశంసలందుకున్నారు. మండెపూడి శ్రీనివాసరావు నిర్వహణలో ప్రదర్శించిన నాటకానికి లీలామోహన్, నాగరాజు అద్భుతంగా సంగీతం అందించి మరింత నాటకాన్ని మరింత రక్తికట్టించారు.

పోలీసు ఉద్యోగాల పేరిట నకిలీ ప్రకటన

-అప్రమత్తం చేసిన సిపి సజ్జనార్

హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త

నిరుద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియాలో వల విసురుతున్నారు. తాజాగా "హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బంగారు ఉద్యోగ అవకాశాలు" అంటూ నెట్టింట విస్తృతంగా చక్కర్లు కొడుతున్న ఓ ప్రకటన తీవ్ర కలకలం రేపింది. ఎలాంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఇంటర్వ్యూ ద్వారా క్లీనర్లు, ఆఫీస్ సహాయకుల పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఆకట్టుకునేలా ఆ ప్రకటనను రూపొందించారు. నెలకు రూ.18,000 నుంచి రూ.56,900 వరకు జీతం ఉంటుందని ఊరించారు. అయితే, ఈ ప్రకటన పూర్తిగా అవాస్తవమని, దీనిపై ఎవరూ స్పందించవద్దని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా సజ్జనార్ ఒక పోస్ట్ చేస్తూ నిరుద్యోగులను హెచ్చరించారు. వైరల్ అవుతున్న నకిలీ ప్రకటనపై ఫేక్ అని ముద్రించిన ఫోటోను ఆయన షేర్ చేశారు. 'హైదరాబాద్ పోలీసుల రిక్రూట్‌మెంట్ పేరుతో కొందరు మోసపూరిత ప్రకటనను ప్రచారం చేస్తున్నారు. దయచేసి ధృవీకరించుకోకుండా ఇలాంటి పోస్టును ఎవరూ నమ్మవద్దు, ఇతరులకు షేర్ చేయవద్దు. అధికారిక ప్రకటనలు మాత్రమే నమ్మాలి. హైదరాబాద్ పోలీసు శాఖకు సంబంధించిన ఎలాంటి రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లు

అయినా మా అధికారిక మార్గాల (వెబ్సైట్లు, పత్రికా ప్రకటనలు) ద్వారా మాత్రమే ప్రకటిస్తాం' అని సజ్జనార్ పేర్కొన్నారు.

డబ్బులు ఇవ్వొద్దు..లింక్స్ క్లిక్ చేయొద్దు..

'ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి ఎవరికీ డబ్బులు చెల్లించవద్దు. మీ వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దు. ముఖ్యంగా గుర్తుతెలియని లింక్‌లపై అసలే క్లిక్ చేయవద్దు. ఏ ఉద్యోగానికైనా దరఖాస్తు చేసే ముందు, ఆ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ నిజమైనదా కాదా అని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి.. నకిలీ ఉద్యోగాల కుంభకోణాల బారిన పడి మోసపోవద్దు, సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు, నిరుద్యోగ యువత అ ప్రమత్తంగా ఉండాలి' అని సీపీ సజ్జనార్ సూచించారు.

డెకరేషన్ షాపులో అగ్నిప్రమాదం..

కార్వాన్ మే21 ప్రభాతవార్త

లంగర్ హౌస్ ప్రాంతంలోని జానకి నగర్ లో గత 20 సమత్సరాలుగా పుట్ట శివ అనేవ్యక్తి వ్యాపారం చేస్తూ పెళ్లిళ్లకు,శుభకార్యాలకు తడకలు పందిర్లు వేస్తూ,డెకరేషన్ చేస్తూ జీవనం సాగిస్తూ ఉంటాడు.కాగా ఎండల తీవ్రతతో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో తడకలు, సామాగి అగ్నికి ఆహుతైనది.స్థానికులు స్పందించి అగ్నిమాపక.పోలీస్ శాఖలకు సమాచారం అందించడంతో సకాలంలో మంటలను అర్పగలిగారు.ప్రమాదంలో స్వల్ప ఆస్థి నష్టం తప్ప, ఏల్లాంటి ప్రాణ నష్టం సంభవించ లేదని స్థానికులు పేర్కొన్నారు.

వడ్లు, ధాన్యం, మొక్కజొన్న సేకరణను వేగవంతం చేయాలి: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ మే 21, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రైతులు కష్టపడి పండించిన వడ్లు, ధాన్యం, మొక్కజొన్న సేకరణలో ప్రభుత్వం తీవ్ర నిరక్ష్యం వహిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన వందలాది మంది రైతులు బీసీ భవన్‌లో ఆయనను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలను, బాధలను విన్నవించుకున్నారు. తమ పక్షాన పోరాటం చేయాలని కోరారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా అంచనాలకు మించి వరి పంట విపరీతంగా పండిందని, అయితే ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు పంట సేకరణను ఒక సవాల్‌గా తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులు పండించిన వడ్లను తూకం వేసి తరలించడంలో అధికారులు నెలల తరబడి ఆలస్యం చేస్తున్నారు. రెండు నెలలుగా ధాన్యం పొలాల్లోనే పేరుకుపోవడంతో, గాలి, వాన, వడగండ్ల వానలకు తడిసి ముద్దయి రైతులు కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. రాత్రింబవళ్లు పంటను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. ధాన్యం సేకరణలో జరిగిన జాప్యం వల్ల మానసిక ఆందోళనకు గురై ఇప్పటికే మెదక్ జిల్లాకు చెందిన రాజయ్య, సిరిసిల్ల జిల్లాకు చెందిన గడ్డం లక్ష్మయ్య అనే ఇద్దరు రైతులు మరణించారని ఆర్.కృష్ణయ్య లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం తీవ్ర అసంతృప్తి, ఆందోళనలో ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి అన్ని జిల్లాల కలెక్టర్లతో అత్యవసరంగా మాట్లాడాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి చేసి, రైతులకు సత్వరమైన పరిష్కారం చూపాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

బిసి కులగణన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతాం

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో గుజ్జ కృష్ణ, గణేషారి తదితరులు

సైఫాబాద్, మే 21 ప్రభాతవార్త: బిసిలకు కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం హక్కులు కల్పించక పోతే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బిసి జెఏసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల కుటుంబాలను ఏలా లెక్కిస్తున్నారో ఆదే విధం గా బిసి కుటుంబాల లెక్కింపును కూడా అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబాల లెక్కలు లేకుండా సమగ్ర కులగణన సాధ్యం కాదని, ఇది శాస్రీయ పద్దతి కాదని బీహార్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూ డా ఇదే పద్దతిని అవలంభించాయని గుర్తుకు చేశారు. గురువారం బిసి జెఏసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి కుటుంబాల లెక్కింపు జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని, కులగణన డేటా విడుదల అయ్యేంత వరకు కొనసాగుతుందన్నారు. తక్షణమే కేంద్ర మం త్రి వర్గ సమావేశంలో తగు నిర్ణయిం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే దేశ రాజధాని ఢిల్లీ వరకు బిసిలు గళం వినిపిస్తారన్నారు. అలాగే సామాజిక న్యాయం సాధించే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో బిసిలకు రాజ్యాంగబద్దమైన వాటా కల్పించాలని, బిసిలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. బిసిల జనాభాపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తమకు నైతికంగా బలం ఇచ్చిందని, ఇది అంతిమ విజయం కాదని, పాక్షిక విజయం మాత్రమేనన్నారు. బిసిల హక్కులు, రక్షణే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, కుందారం గణేషారి, కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, మల్లేశ్వర్, కనకాల శ్యాం కుర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ట్యాంకర్ల కోసం కాంగ్రెస్ నేతల వినతి

వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట్ రెడ్డిని కలిసి నీటి సమస్యపై వినతిపత్రాన్ని సమర్పిస్తున్న గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయి కీర్త్ (బాబ్జి)

చిక్కడపల్లి మే 21 ,ప్రభాతవార్త : గాంధీనగర్ డివిజన్ పరిధిలోని ఎస్సార్టీ, టీఆర్టీ ఈ క్వార్టర్స్ ప్రాంతాల్లో నెలకొన్న తీవ్రమైన తాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బింగి సాయి కీర్త్ (బాబ్జి) నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకట్ రెడ్డి ని కలిసి సమస్యలతో కూడిన కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బింగి సాయి కీర్త్ (బాబ్జి) మాట్లాడుతూ నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న లోతట్టు ప్రాంతాలకు ప్రతిరోజూ రెండు ఉచిత తాగునీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు వివరించారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకుని నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని వారు అధికారులను కోరారు. సమస్య పరిష్కారానికి సహకరిస్తామని డీజీఎం వెంకట్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటా

సమావేశంలో మాట్లాడుతున్న మోతె శోభన్‌రెడ్డి. చిత్రంలో చీమా శ్రీనివాస్

సైఫాబాద్, మే 21 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారులందరికి న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల కమిటి సభ్యుడు మోతె శోభన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టారని, వారి పోరాటం ఎన్నటికి మరువలేనిదని, వందలాది మంది ఉద్యమకారులు బలిదానాలు చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందరిని అదుకుంటుందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కెకె కమిటిని ఏర్పాటు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, శాసన సభ, శాసన మండలిలో ఉద్యమకారుల గురించి ప్రస్తావించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. 2029లో జరిగే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని ఉద్యమకారులంతా మళ్ళీ సిఎంగా గెలిపించుకుంటారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫోరం నాయకులు దయానంద్, జగన్‌యాదవ్, మంజుషా, నాగజ్యోతి పాల్గొన్నారు.

సహృదయ సాహితీ మణి కృష్ణకుమారి : మధుసూదనాచారి

ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ కె వి కృష్ణ కుమారికి కళాలలిత త్రిపుర సుందరి స్మారక పురస్కారాన్ని ప్రధానం చేస్తున్న శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

చిక్కడపల్లి మే 21 (ప్రభాతవార్త):
పెద్దలు పిన్నలు అందరిచే కృష్ణక్క గా పిలువబడే కృష్ణ కుమారి సహృదయ సాహితీ మణి అని శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో గాన సభ నిర్వహణలో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ కె వి కృష్ణ కుమారి కి కళా లలిత త్రిపుర సుందరి పేరిట మాతృ దినోత్సవ సందర్భం గా పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి పురస్కారం బహుకరించి మాట్లాడారు. లలిత పూర్వ్య గాన సభ అధ్యక్షుడు కళా సుబ్బారావు ధర్మ పత్నిగా ప్రస్తుత అధ్యక్తుడు జనార్ధన మూర్తి మాతృ మూర్తి గా సంప్రదాయ జీవనం తో కుటుంబాన్ని తీర్చి దిద్దారు అని అన్నారు కృష్ణ కుమారి అభ్యుదయ భావాలు కలిగి ఉన్నా సంప్రదాయ పరిధిలో రచనలు చేశారని చెప్పారు. యువ కళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, ,గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి,గాన సభ సభ్యులు శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

వీణా నాదం, నృత్యాలతో మంత్రముగ్ధులైన ప్రేక్షకులు


విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను ప్రధానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి మే 21 ప్రభాతవార్త : చిక్కడపల్లి త్యాగరాయ గానసభ గురువారం చిన్నారుల కళా ప్రదర్శనలతో సందడిగా మారింది. తల్లిదండ్రులకు ఆనందం, గురువులకు ఉత్సాహభరితమైన బాధ్యత, పిల్లలకు కళా ప్రదర్శనల ఉత్సాహం నింపుతూ ప్రముఖ భిన్న కళా ప్రక్రియల శిక్షణా సంస్థ"వాహిని" నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వీణ శిక్షకురాలు గోవిందు లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులు అందించిన వీణా వాదనం సభికులను ముగ్ధులను చేసింది. అలాగే పాశ్చాత్య నృత్య గురువు మాధవ్, కూచిపూడి నృత్య గురువు రాజశ్రీ శిష్య బృందాలు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. చిన్నారులు చూపిన ప్రతిభకు సభ అంతా చప్పట్లతో మార్మోగింది. సంస్థ డైరెక్టర్ లక్ష్మీ ప్రియ శంకరమంచి మాట్లాడుతూ, గత నెల ఏప్రిల్ 21 నుంచి నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో లలిత కళలతో పాటు యోగా, ధ్యానం, శ్లోకాలలో కూడా నెల రోజుల పాటు శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రజల ముందుంచేందుకు ఈ ముగింపు వేడుకను నిర్వహించామని చెప్పారు. కళల పట్ల చిన్నారుల్లో ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఎలక్ట్రిక్ కారు బీభత్సం

కెపిహెచ్‌బి కాలనీ, మే 21, ప్రభాతవార్త : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారు బీభత్సం సృష్టించింది. వివేకానందనగర్ నుంచి ఆల్విన్ కాలనీ వైపు వెళ్తున్న కారు ఓవర్ స్పీడ్‌తో అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న టూ వీలర్లను, తర్వాత ఎదురుగా వచ్చిన మరో కారును ఢీకొట్టింది. ఆతర్వాత అవతలి రోడ్డువైపు ఉన్న ఏరువాక టిఫిన్ సెంటర్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడం గమనార్హం. అయితే పలు వాహ నాలు, టిఫిన్ సెంటర్ ధ్వంసమైంది. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎలక్ట్రిక్ కారులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరి గిందా? లేదా వేరే కారణాలు ఉన్నాయా? అనే విషయంపై దర్యాప్తు చేపట్టారు.

రాజీవ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మలేషియా టౌన్షిప్ వద్ద రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ రాజీవ్ సర్కిల్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సత్యం శ్రీరంగం

: రాజీవ్ గాంధీకి నివాళులు అర్పిస్తున్న నీలిమ

రాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న గౌరవల్లి రమేష్.

బాలంరాయిలో రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

రాజీవ్ విగ్రహం వద్ద మల్కాజిగిరి పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి అద్వర్యంలో నివాళులర్పిస్తున్న నేతలు

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ తదితరులు

రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముండ్రాయి శ్రీనివాస్

గౌలిపురా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆపార్టీ యాకుత్‌పురా ఇంచార్జ్ కె.రవిరాజు, నేతలు ఎం.కృష్ణ కుమార్, ఎం.శ్రీనివాస్, శశి యాదవ్, నలిని గౌడ్, శివకుమార్, శ్రీనివాస్, కిరణ్, ద్వారక్ గౌడ్ తదితరులు.

చార్మినార్ వద్ద జరిగిన మాజీ ప్రధాని,స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,జి.ఆనంద్,పులిపాటి రాజేష్ కుమార్

రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

బాగ్ లింగంపల్లిలో టీపీసీసీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ రాజేష్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనార్ధన రెడ్డి, అంజి యాదవ్, రఘువీర్, అంజి యాదవ్, నవ్వ రాజు, నవీన్ నాయక్, నాగభూషణం, ఉదయ్ మున్నూరు , ఎన్.విశ్వనాథ్, పి. సాయి, శ్రీను

మంచినీటి కోసం గోస పడుతున్న మణికొండ వాసులు

- పట్టించుకోని జలమండలి అధికారులు, నాయకులు

- బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

మణికొండలో గత ఏడాది నిర్మించిన రిజర్వాయర్‌ను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకుల దృశ్యం.

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ల ప్రజలు మంచినీటి కోసం నిత్యం గోస పడుతున్నా జల మండలి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ ఆరోపించారు. వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో భాగంగా గురువారం మణికొండలోని ఎల్‌వీసీ కాలనీలో 1.ఎంఎల్‌డి సామర్థ్యం ఉన్న రిజర్వాయర్‌ను బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రిజర్వాయర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కాంగ్రెస్ పాలకులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. గత వారంలో బిఆర్ఎస్ చేపట్టిన వాక్ ఫర్ వాటర్‌కు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన రావడంతో బెదిరిపోయిన అధికారులు అల్కాపూర్ స్పోర్ట్స్ పార్కులోని రిజర్వాయర్ నుంచి రెండు రోజులు నీటి సరఫరా చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఈ పార్కులో క్రీడా పరికరాల వద్ద చిన్న పిల్లలు ఆడుకునేందుకు రావద్దని బోర్డు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నేతాజీ పార్కు, సెక్రెటేరియట్ కాలనీ వద్ద డబ్బులు వసూలు చేస్తూ నీటిని సరఫరా చేయడం దారుణమన్నారు. కృష్ణారెడ్డి కాలనీలోని రిజర్వాయర్ పడావుకు వేయడం అధికారుల నిర్లక్ష్యాన్ని వెల్లడి చేస్తుందన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని పదేపదే భజనపరులు ప్రగల్బాలు పలుకుతున్నారని, ఇప్పుడు ప్రజలు నీటి కోసం ఇంత అల్లాడుతున్నా ఎందుకు ఏ నాయకుడు నీటిని సరఫరా చేయించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావ్, శ్రీకాంత్, విఠల్, ఆరిఫ్, భానుచందర్, సుమనలిని, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగ మహిళను రక్షించి బంధవులకు అప్పగించిన పోలీసులు

గోషామహల్,మే21ప్రభాతవార్త: రోడ్డుపై దిక్కుతోచని స్థితిలో ఉన్న ఒక మానసిక వికలాంగ మహిళాను గోషామహల్ పోలీసులు రక్షించి,ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించి,మానవత్వాన్ని చాటుకున్నారు. ఇన్‌స్పెక్టర్ బి.శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...జోషివాడి ప్రాంతంలో మానసిక వికలాంగురాలైన మహిళా వంటిపై వస్త్రాలు లేకుండా తిరుగుతున్నట్లు స్థానికులు అడ్మిన్ ఎస్.ఐ లక్ష్మయ్యకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్నారు.వెంటనే మహిళా కానిస్టేబుళ్లు విమల,దివ్య,హోంగార్డు రేవణ్‌స్వామిలను మానసికస్థితి వికలాంగురాలు తిరుగుతున్న మహిళా వద్దకు చేరుకున్నారు.ఆమెను సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువచ్చారు.ఆమె ఫోటోను వివిధ పోలీస్ సమాచారం గ్రూపులో పంపించారు.హోంగార్డు రేవణస్వామి ఉస్మానియా ఆసుపత్రికి చేరుకుని ఆసుపత్రి నుంచి ఎవరైనా రోగికి తప్పిపోయారా అన్ని తెలుసుకున్న హోంగారు ఎస్ఐ లక్ష్మయ్యకు సమాచారం అందించారు.మానసిక వికలాంగురాలైన మహిళా కుమారుడిని గోషామహల్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు.తగిన ధృవీకరణ,గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసి అనంతరం,సదరు మహిళను,ఆమె బంగారు గొలుసుతో సహా కుమారుడికి అప్పగించారు. సకాలంలో స్పందించి,మహిళకు రక్షణ కల్పించి, కుటుంబ సభ్యులకు అప్పగించినందుకుగా గోల్కొండ జోన్ డిసిపి జి,చంద్ర మోహన్,గోషామహల్ ఎసిపి కె.చంద్రశేఖరరెడ్డిలు గోషామహల్ పోలీసులను అభినందించారు.- మానవత్వం చాటుకున్న కామాటిపురా పోలీసులు బక్రీద్ పండుగ భాగంగా బహుదూర్‌పురా చౌరస్తా వద్ద కామాటిపురా పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌బి.ప్రసాద్‌రావు తన పోలీసు సిబ్బందితో కలిసి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేస్తున్నారు.చెక్‌పోస్ట్ సమీపంనుంచి గుర్తు తెలియని మహిళా దుస్తులు లేకుండా నడుచుకుంటూ తిరుగుతున్న మహిళాను పోలీసులు గుర్తించారు.అర్ధరాత్రి కావడంతో దుకాణాలన్ని మూసివేయడంతో ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాద్‌రావు తన కారులో ఉన్న పంచెతోపాటు యూనిఫాం చొక్కాను మహిళా కానిస్టేబుల్ ద్వారా ధరింప చేయించారు.ఆమె గౌరవాన్ని కాపాడారు.చెక్‌పోస్ట్‌లోనే ఆహారం,ఆశ్రయం కల్పించి రక్షించారు రాజేంద్రనగర్ ఎసిపి కిషన్ పర్యవేక్షణలో బక్రీద్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు.

జలమండలి ఎన్నికల్లో ఐఎన్‌టియుసికి టిఎన్‌జిఓస్ మద్దతు


జలమండలి ఎన్నికలపై సంయుక్త సమావేశంలో పాల్గొన్న ఐఎన్‌టియుసి నేత మొగుళ్ళ రాజిరెడ్డి, టిఎన్‌జిఓఎస్ నేతలు మారం జగదీశ్వర్, ముజీబ్ తదితరులు

హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త :
కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టియుసి)కు జలమండలి ఎన్నికల్లో టిఎన్‌జిఓఎస్ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. జూన్ 6న జరగనున్న జలమండలి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిఎన్‌జి ఓఎస్ నేతలు కార్మికులకు పిలుపునిచ్చింది. గురువారం నాంపల్లి టిఎన్‌జిఓఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఐఎన్‌టియుసి , టిఎన్‌జిఓఎస్ నేతల మధ్య చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో టిఎన్‌జిఓఎస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, నగర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, విక్రమ్,తదితరులు ఐఎన్‌టియుసి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి.చంద్రశేఖర్, వై.నాగన్న గౌడ్, అదిల్ షరీఫ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మారం జగదీశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఐఎన్‌టియుసి నేతలు కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించారన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్నందునే జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ టిఎన్‌జిఓఎస్ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ముజీబ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే టిఎన్‌జి ఓఎస్ లక్ష్మమని, కార్మికుల సమస్యలపై ఐఎన్‌టియుసి పోరాడుతున్నందునే వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు అండగా నిలబడి, జలమండలి కార్మికుల సమస్యలు తొంబై శతం సమస్యలు పరిష్కరించమని, ఇకముందు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు ప్రకటించిన టిఎన్‌జిఓఎస్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు ఈ.చంద్రశేఖర్, బి.జైరాజ్, బి.శంకర్ ప్రకాష్, సైద్ హాసిం, ఇందూరి తిరుపతి, గౌస్ పాషా, బి. అశోక్, నరసింహారెడ్డి, సిహెచ్. ప్రవీణ్ కుమార్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు న్యాయం చేయకపోతే బస్ భవన్ ఎదుట దీక్ష చేపడతా

సైఫాబాద్, మే 21 ప్రభాతవార్త:
ఆర్టీసీ అధికారులు తనకు న్యాయం చేయకపోతే నగరంలోని బస్ భవన్ ఎదుట భార్యతోసహా నిరాహార దీక్ష చేపడతానని టిజిఎస్‌ఆర్‌టిసి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఇ.అంజయ్య తెలిపారు. తనకు విధులు కేటాయించకుండా ఏలాంటి కారణం లేకుండా బదిలి చేసి, గత 5 నెలలుగా వేతనాలు చెల్లించకుండా అధికారులు మానసికంగా తనని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంజయ్య మాట్లాడుతూ గత జనవరి మాసంలో మేడారం జాతరలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులపై ఒక టివి ఛానల్‌కు తెలియజేడం జరిగిందన్నారు. దీంతో 5 గురు ఆర్టీసీ అధికారులు తనపైన కక్షగట్టి డిప్యూటేషన్‌పై వచ్చిన తనని హైదరాబాద్‌లోని పికెట్ డిపో నుంచి కరీంనగర్ రిజినల్‌కు మార్చారని ఆయన ఆరోపించారు. అక్కడ రీజినల్ అధికారి తనకు విధులు కేటాయించకుండా మానసికంగా వేధింపులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యకు తారనాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలో కంటికి శస్త్ర చికిత్స చేయాల్సి ఉందని, హాస్పటల్ అధికారులు డిపో నుంచి లేటర్ తీసుకురమ్మన్నారని ఆయన చెప్పారు. లేటర్ ఎవరూ ఇచ్చే పరిస్థితిలో లేరని, వీటికి ఆర్‌టిసీ ఎండి, అధికారులు మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీక్ష చేపడతానని ఆయన హెచ్చరించారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి పాటుపడతా

టిపిసిసి ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్

డాక్టర్ ఆరేపల్లి రాజేందర్‌ను సత్కరిస్తున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, భరతభూషణ్, జేబీ రాజు, వీరస్వామి తదితరులు

చిక్కడపల్లి, మే 21 ప్రభాతవార్త : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడతానని టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆరేపల్లి రాజేం దర్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బందు సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, అప్పికట్ల భరత్ భూషణ్, జేబీ రాజులు హాజరై డా.రాజేందర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, డాక్టర్ రాజేందర్ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు దశాబ్దాలుగా పార్టీ పటిష్టతకు సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో బంధు సొసైట్ నాయకులు కనకయ్య, నర్సింగ్ రావు, రవీందర్, గౌతమ్ రాజు, రాజగోపాల్, లక్ష్మీనా రాయణ, గండి కృష్ణ, రాములు, మురళి, రత్నం, గొల్లపల్లి శ్రీధర్ రావు పాల్గొన్నారు.

ఉత్తమ కలెక్టర్ హరిచందనకు అభినందనలు

కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందనను అభినందిస్తున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ బి.జాసన్

చిక్కడపల్లి, మే 21 (ప్రభాతవార్త):
కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ బి.జాసన్ గురువారం గురువారం సచివాలయంలో సన్మానించారు. జాతీయ స్థాయిలో 800 జిల్లాల కలెక్టర్ల పనితీరు ఆధారంగా ఉత్తమ కలెక్టర్ ను ఎంపిక చేశారు. హరిచందన నెల కిందట వరకు హైదరా బాద్ జిల్లా కలెక్టర్గా పని చేశారు. అప్పుడు ఆమె పనితీరు ఆధారంగా ఉత్తమ కలెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమెను జాసన్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జాసన్ మాట్లాడుతూ హరిచందన కలెక్టర్ హైదరాబాద్ ఉన్నతస్థాయిలో పనిచేశారని అన్నారు. కార్మిక శాఖ అధికారులు పవన్ రజని, జ్యోతి పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలిక...అప్పగించిన పోలీసులు

బాలికను తండ్రికి అప్పగిస్తున్న ఎస్ఐ నాగరాజ్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, మే 21, ప్రభాతవార్త : తప్పిపోయిన నాలుగేళ్ల బాలికను పోలీసులు వెతికిపట్టి సురక్షితంగా తండ్రికి అప్పగించారు. బండ్లగూడ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు... బండ్లగూడ గౌస్‌నగర్ వాడి ఏ అహ్మద్ కాలనీకి చెందిన మాంసం కోసే పనిచేసే ముహమ్మద్ అస్లం భార్య తబస్సుం బేగం తన నాలుగేళ్ళ కూతురు ఐరా తస్కిన్ ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించకుండా పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇన్‌స్పెక్టర్ ఆర్.దేవేందర్ వెంటనే స్పందించి ఎస్ఐ ఎస్. నాగరాజ్‌రెడ్డి, కానిస్టేబుళ్లు రవి, ముఖేష్‌లను రంగంలోకి దించారు. బాలిక కుటుంబం నివసించే బస్తీలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తూనే మరోవైపు స్థానికులతో తప్పిపోయిన బాలిక ఆచూకి కోసం ఆరా తీశారు. చివరకు ఆ సమీపంలోని కాలనీలో బాలిక ఆచూకిని కనుగొన్నారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాలతో సంతృప్తి చెందిన పోలీసులు బాలికను క్షేమంగా తండ్రి ముహమ్మద్ అస్లంకు అప్పగించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్న పిల్లల సంరక్షణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు పోలీసులు మార్గదర్శనం చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

చాంద్రాయణగుట్ట, మే 21, ప్రభాతవార్త : ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఛత్రినాక సబ్ ఇన్‌స్పెక్టర్ త్రిమూర్తులు కథనం ప్రకారం...ఉప్పుగూడ ఆర్యూబీ పైభాగంలో 40-45 ఏళ్ళ వయస్సు గల వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని గమనించిన పెట్రోలింగ్ సిబ్బంది విషయాన్ని స్టేషన్ అధికారులకు తెలియజేశారు. వారి సూచన మేరకు అత్యవసర వైద్యసేవల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వైద్య సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సదరు వ్యక్తిని పరిశీలించగా అతడు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి వివరాల కోసం సమీపంలోని వారిని వాకాబు చేయగా ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుని వంటిపై నీలం, ఎరుపు రంగు షర్టు, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, అతని వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసు దర్యాప్తులో ఉంది.

కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాలకు టూర్ ప్యాకెజీ

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: ఈనెల 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద సరస్వతి అంత్య పుష్కరాలు జరుగుతున్న సందర్భంగా ఆర్‌టీసీ రాణిగంజ్ డిపో టూర్ ప్యాకేజీ నడపడానికి నిర్ణయించింది. ఈనెల 23,24 తేదీలలో ప్యాకేజీ అందుబాటులో ఉంటుందని, 40 మంది కలిసి బస్సును బుక్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ తెలిపారు. బస్సు మీ కాలనీకే వస్తుందని తెలియజేశారు. టికెట్ ధర ఒక్కొక్కరికి రూ. 1400 ఉంటుందని తెలిపారు. బస్సు ఉదయం 5గంటలకు బయలుదేరి రాత్రి 11గంటలకు ప్రయాణం ముగుస్తుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలని కోరారు.

బిజెపి నాయకుల్ని పరామర్శించిన వద్దేపల్లి రాజేశ్వరరావు

నవీన్ గౌడ్ పరామర్శిస్తున్న వద్దేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మే 21, ప్రభాతవార్త

మూసాపేట డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు నవీన్ గౌడ్ నడుము నొప్పితో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం చికిత్స పొందుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురువారం నవీన్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని ధైర్యం చెబుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ బీజేపీ నాయకులు కర్మాడాకయ్య, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో జనగణన ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ సమీక్ష

జనగణన ప్రక్రియను పరిశీలిస్తున్న దృశ్యం

దుండిగల్, మే 21, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ గురువారం దుండిగల్ సర్కిల్‌ను సందర్శించి జనగణన కార్యక్రమంపై నోడల్ అధికారులు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడం, సమాచారం ఖచ్చితంగా నమోదు చేయడం వంటి అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎన్యూమరేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే పనులు సమర్థవంతంగా, ఖచ్చితత్వంతో జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించి సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకట మణి కరణ్, ఏఎంసీ లక్ష్మయ్య, ఏసీపీ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ అన్వేష్ రెడ్డి, ఏఈ సురేందర్ నాయక్, సెన్సస్ సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

పుష్కర స్నానంతో పుణ్యం, పాప పరిహారం లభిస్తాయి : బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి

పుష్కర స్నానం ఆచరిస్తున్న దృశ్యం

సంజీవరెడ్డి నగర్, మే 21, ప్రభాతవార్త: గురుగ్రహం మిథునరాశిలోకి ప్రవేశించిన సమయంలో సరస్వతి నదికి పుష్కరాలు వస్తాయని భక్తులు విశ్వసిస్తారని, ఈ పవిత్ర కాలంలో పుష్కర స్నానాలు ఆచరిస్తే ఎంతో పుణ్యంతో పాటు పాప పరిహారం కలుగుతుందని శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి తెలిపారు. గురువారం నుంచి కాళేశ్వరంలో ప్రారంభమైన శ్రీ సరస్వతి అంత్య పుష్కరాల్లో పాల్గొన్న ఆయన, శ్రీనగర్ కాలనీలోని రుద్రాక్ష వైభవంలో భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాల్లో పాల్గొనడం వల్ల మనసుకు ప్రశాంతత లభించడంతో పాటు విద్యాభివృద్ధి కూడా కలుగుతుందని చెప్పారు. సరస్వతీ దేవి అనుగ్రహంతో జ్ఞానం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే దివ్య పంచ భూత అభిషేకాలకు సరస్వతి నది పుష్కర తీర్థాలను వినియోగిస్తామని వెల్లడించారు. కాళేశ్వరంలో సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తోందని, భక్తులంతా 12 రోజుల పాటు జరిగే ఈ పుష్కరాల్లో పాల్గొని దేవతల అనుగ్రహం పొందాలని సూచించారు. పుష్కరాల్లో పితృదేవతలకు తర్పణం ఇస్తే వారి ఆశీర్వాదాలు కూడా లభిస్తాయని బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి తెలిపారు.

డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్ర చికిత్సలో విజయం

అడ్డగుట్ట, మే 21 ప్రభాతవార్త: మెదడులో డోపమైన్ ఉత్పత్తి చేసే కణాలు దెబ్బతినడం వల్ల డిప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ వ్యాధి వస్తుందని మెడికవర్ అస్పటల్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ దూసా తెలిపారు. గురువారం సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తాలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ పార్కిన్సన్స్ పూర్తి కాపోయినా కొందరి రోగులకు వనుకు, కండరాల గట్టితనం, కదలికల సమసయలు గణనీయంగా తగ్గుతుందన్నారు. అయితే ఖమ్మం జిల్లాకు చెందిన రాఖేష్ 63, అనే వ్యక్తికి డీబీఎస్ శస్త్ర చికిత్స నిర్వహించడంతో ఆయన శరీరంలోని భాగాలు, కదలికలు, నడక, శారీరక స్థిరత్వంలో మెరుగుదల కనిపించిందన్నారు. పార్కిన్సన్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల ఫిజియోథెరపీ, ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం ద్వారా రోగులు ఎక్కువ కాలం జీవించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి వివిధ విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్‌కు పూర్వవైభవం తెస్తా : మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిగా మన్నెక్రిషాంక్‌ను నియమించినట్లు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా క్రిషాంక్ మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిగా తనకు బాధ్యతలు అప్పగించిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు అభినందనలు తెలియజేశారు. కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి పూర్వ వైభవాన్ని తెస్తామన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు శక్తి వంచెన లేకుండా కృషి చేస్తామన్నారు.



ప్రభుత్వ సలహాదారులు (బిసీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్‌గా నియమితులైన వి.హన్మంతరావ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

ఐఎఎస్ అధికారులు ఉన్నా ఆగని అవినీతి, అక్రమ వసూళ్ళు..

-అవినీతిలో రికార్డు సృష్టిస్తోన్న కూకట్‌పల్లి జోన్ సిటీ ప్లానర్(సీపీ) కార్యాలయం

-నిర్మాణ అనుమతులు, ఓసీల జారీలో అధికారుల అవినీతి లీలలు..

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, మే21ప్రభాతవార్త: కూకట్‌పల్లి జోన్ సిటీ ప్లానర్(సీపీ) కార్యాలయంలో భవన నిర్మాణాల అనుమతులతోపాటు ఓసీల జారీలో పెద్ద ఎత్తున అక్రమ వసూళ్ళు.. అక్రమాలు జరుగుతున్నాయి. అయితే సీఎంసీ కార్యాలయంతోపాటు కూకట్‌పల్లి జోన్లకు ఇద్దరు ఐఎఎస్ అధికారులు ఉన్నా ఈ కార్యాయలంలో అవినీతి రోజు రోజుకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రూ. లక్షలు ఖర్చుపెట్టి ఇక్కడ సీటు దక్కిచుకున్న ఓ కీలక అధికారితోపాటు కొందరు అధికారులు అనుమతులు, ఓసీల జారీలో రూ. కోట్లు దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అడ్డూ అదుపు లేని సదరు అధికారి అక్రమాలురెచ్చిపోతున్న అవినీతి తిమింగలాలతో కూకట్‌పల్లి జోన్ సిటీ ప్లానర్ (సీపీ) కార్యాలయం అవినీతిలో రికార్డు సృష్టిస్తోంది. కూకట్‌పల్లి, మాదాపూర్, ఆల్విన్‌కాలనీ, మూసాపేట సర్కిళ్ళలో బహుళంతస్తుల భవనాలతోపాటు కమర్షియల్ భవనాలు పెద్దఎత్తున వెలస్తున్నాయి. బహుళ అంతస్తుల నిర్మాణాలు, కమర్షియల్ నిర్మాణాల అనుమతులకు ఒక్కో దానికి ఒక్కో రేటు కట్టి సదరు అధికారి ఇష్టారాజ్యంగా తన కింద పనిచేసే కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులతోపాటు బ్రోకర్లు, లైసెన్స్ ప్లానర్లతో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సిటీ ప్లానర్ కార్యాలయంలో సదరు అధికారి, ఓ ఏసీపీ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండగంతో దరఖాస్తుదారులు, బిల్డర్లు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. తమ వద్దకు వచ్చే ఏ పనికైనా అడిగినన్నీ ముడుపులు ఇస్తేనే పనులు చేస్తున్నారని లేకుంటే తమ చుట్టూ నెలల కొద్ది తిరుగాల్సిన పరిస్థితిని సృష్టిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఓ ఇద్దరు అధికారులు అక్రమాలకు పాల్పడుతూ గతంలో పనిచేసిన ప్రాంతాలో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న చోట పెద్ద ఎత్తున అక్రమ వసూళ్ళకు పాల్పడి రూ. కోట్ల మేర అక్రమ ఆస్తులు సంపాదించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టిసారించకపోవడంతో అక్రమార్కులు మామూళ్ళ కోసం తహ తహలాడుతూ మరింత రెచ్చిపోయి జేబులు నింపుకోవడంలో బిజీగా ఉంటూ దరఖాస్తుదారులకు ముడుపుల కోసం పగలే చుక్కలు చూపిస్తున్నారు.

సిటీ ప్లానర్ కార్యాలయంలో ఓ అధికారి ఇష్టారాజ్యం..

కూకట్‌పల్లి జోన్ సిటీ ప్లానర్(సీపీ) కార్యాలయంలో ఓ కీలక అధికారి బహుళంతస్తుల నిర్మాణాల అనుమతులకు ఓ రేటుభవనాల ఆక్యూపెన్సీ(ఓసీల)జారీకి మరో రేటు కట్టి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. తన కార్యాలయాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ సీఎంసీ కమిషనర్, జోన్ కమిషనంల్ పట్టించుకోవడంలేదనేవిమర్శలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణాల అనుమతులకు అమ్యామ్యాలతోపాటు అక్రమ భవన నిర్మాణాలు సక్రమంగా కొనసాగేందుకు గాను కొందరు అధికారులు రూ. కోట్లలో చేస్తున్న అక్రమ వసూళ్ళపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టిసారించడంలేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. కొందరు ఏసీపీలు అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందిస్తూ భవన నిర్మాణ అనుతుల ద్వారా బల్దియాకు రావాల్సిన నిధులు సిబ్బంది జేబులు నింపుకుంటున్నట్లు విమర్శలు ఉన్నాయి. వివాదస్పదమైన భూముల్లో, నిర్మాణ, అనుమతుల్లేకుండా కొనసాగే నిర్మానాలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు అండదండలు ఇస్తూ నిర్మాణ అనుమతులకు ఫీజు రుపేణా రావాల్సిన నిధులను కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తీసుకున్న అనుమతులకు అనుగుణంగా భవనాలను నిర్మించారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి. తీసుకున్న అనుమతుల ప్రకారం భవన నిర్మాణం అయిందా, లేదా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో తనికీ చేసుకున్న తర్వాతే అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. అయితే అందుకు విరుద్దంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు కూడా ఆక్యూపెన్సీ (ఓసీలు) జారీచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. లక్షలాది రూపాయలనుముడుపులు దండుకుని నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన భవనాలకు కూడా ఓసీలను జారీచేస్తూ జేబులు నింపుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు రూ. కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్యుడిపై భారం : డా. సత్యం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మే 21, ప్రభాతవార్త

కార్పొరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనం ధారాదత్తం చేస్తున్న మోడీ ప్రభుత్వం ప్రజలపై పెనుబారం మోపుతోందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆరోపించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై గాంధీ భవన్‌లో జరిగిన పత్రిక సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. యూపీఏ హయాంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజలపై భారాలు వేయలేదని గుర్తుచేశారు. ముడి చమురు ధరలు తగ్గిన కేంద్రం ఎక్సైజ్, సుంకాలు సెస్సుల పేరుతో ప్రజలను దోచుకుంటోందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ డబులింజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలలో పాలన అద్భుతం, అమోఘం యావత్ దేశ అభివృద్ధి వికసిత్ భారత్ వైపు దూసుకెళ్తుంది అన్నారని రాష్ట్రాల పాలనలో అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని విమర్శించారు. ఊదరగొట్టిన ప్రసంగాలకు, మీడియా కల్పించిన విస్తృత ప్రచారం చూసి ప్రజలు నిజంగానే నమ్మారని పిస్తోందనీ ఆయా రాష్ట్రాలలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయని బీజేపీ పాలిత రాష్ట్రాలలో, కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయగంలో నడుస్తుందని మోడీ భజనపరులు కీర్తిస్తున్నారని అన్నారు. ఇదంతా చూసి ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే దేశమంతటా తిరుగుతూ దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదనీ ప్రజలు దేశభక్తిని చాటుకోవాలంటూ ఉచిత పొదుపు సూత్రాలను వల్లెవేస్తూ, ప్రజలు దుబారా ఖర్చును తగ్గించుకోవాలని కర్తవ్య బోధన చేసారని అన్నారు. ఇప్పటికే రూపాయి విలువ రికార్డు స్థాయిలో డాలర్ రూ. 96.90 వారం నుంచి బ్రేక్ లేకుండా పడుతున్న రూపాయి దిగజారి వందకు చేరువలో పతనా స్థితికి వెళ్తంది. డాలర్‌తో పోటీపడి ప్రపంచ ఆర్థిక రంగంలో అగ్రగామి దేశంగా ఎలా నిలుస్తుంది? 500 ట్రిలియన్ డాలర్లకు ఎప్పుడు చేరువ వుతుంది? మనది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అంటూ విదేశాల్లో మోదీ గప్పాలు కొడుతూ తన అసమర్ధతను ప్రజలపై రుద్దుతున్నారనీ సత్యం శ్రీరంగం విమర్శించారు.

ప్రజాసేవలో గద్వాల్ విజయలక్ష్మి నిరంతర కృషి

ఖైరతాబాద్, మే 21, (ప్రభాతవార్త): ప్రజాసేవే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న గద్వాల్ విజయలక్ష్మికి ఖైరతాబాద్ నియోజకవర్గం సర్వీ ట్రస్ట్ ప్రతినిధులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంక్షేమం, సామాజిక అభివృద్ధి అంశాల్లో గత ప్రభుత్వ కాలం నుంచే కాకుండా ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ముందుచూపుతో సేవలందిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారని వారు పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి చేరువై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఆదర్శ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో గద్వాల్ విజయలక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు ఇంకా విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కె. నాగేశ్వరరావు, సర్వీ ట్రస్ట్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించాలి : చరణ్ సింగ్

మీడియాతో మాట్లాడుతున్న చరణ్ సింగ్

సంజీవరెడ్డి నగర్, మే 21, ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్‌ను వెంటనే తగ్గించాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి. చరణ్ సింగ్ డిమాండ్ చేశారు. గురువారం చరణ్‌సింగ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అత్యవసరమైన పెట్రోల్‌పై 35.20 శాతం, డీజిల్‌పై 27 శాతం వ్యాట్ విధించడం వల్ల ఇంధన ధరలు అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే వ్యాట్ తగ్గించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని రూ.10 చొప్పున తగ్గించిందని గుర్తు చేశారు. పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయని, ప్రజలను ద్రవ్యోల్బణ ప్రభావం నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుందని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం అధిక వ్యాట్ రేట్లు కొనసాగించడం వల్ల ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపశమనం అందడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుసరించి ఆలస్యం చేయకుండా వ్యాట్ తగ్గించాలని చరణ్ సింగ్ కోరారు. వ్యాట్ తగ్గిస్తే వినియోగదారులకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని, రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు ద్రవ్యోల్బణ నియంత్రణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించే విధానాలకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎన్. బిక్షపతి గౌడ్, కె. దశరథ్ గౌడ్ పాల్గొన్నారు.

పేదలు సిఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని

మెరుగైన వైద్యానికి ఎల్.ఓ.సీని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని తదితరులు

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాజేశ్వరీ నగర్‌కు చెందిన చంద్రగాని జ్యోతి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు మంజూరైన 3 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే తలసాని చేతుల మీదుగా జ్యోతి కుటుంబ సభ్యులు రాజేశ్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలను బాల్ రెడ్డి, హరి, సతీష్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపురం కాలనీలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు కోసం వినతి

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పేట్ బషీరాబాద్, మే 21, ప్రభాతవార్త

మహాదేవపురం కాలనీలోని ఎస్ అండ్ పి బ్లాక్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో సరైన వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి సమయంలో భద్రతా సమస్యలు ఎదురవుతున్నాయని నాయకులు వివరించారు. వెంటనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో మంజీరా నీటి సమస్యలపై అధికారులకు వినతి



స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

నిజాంపేట్, మే 21, ప్రభాతవార్త

ప్రగతి నగర్ 276 డివిజన్‌లో కొనసాగుతున్న మంజీరా తాగునీటి సరఫరా సమస్య, పైప్‌లైన్ లీకేజీలు, వాటర్ ట్యాంకర్ల వేగవంతమైన డ్రైవింగ్, మోర్ సూపర్ మార్కెట్ సమీపంలో ట్యాంకర్ల అక్రమ పార్కింగ్ సమస్యలపై స్థానిక ప్రజల తరఫున హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి (సీఎంసీ) డైరెక్టర్ ఆపరేషన్స్ నారాయణ, జనరల్ మేనేజర్ పరిమళను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రజల సమస్యలపై స్పందించిన అధికారులు గురువారం మోర్ సూపర్ మార్కెట్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి కొరత, ట్యాంకర్ల వేగవంతమైన డ్రైవింగ్, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే పార్కింగ్ సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నిజాంపేట సర్కిల్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి మేనేజర్ వినాయక్, సిబ్బందిని పిలిపించి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ నారాయణ మాట్లాడుతూ, ప్రగతి నగర్‌లో నిల్వ ట్యాంకు లేకపోవడం వల్లే నీటి సరఫరా సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిల్వ ట్యాంకు ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే చర్యలు చేపడుతున్నామని, ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు కనిపించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. మోర్ సూపర్ మార్కెట్ సమీపంలోని ట్యాంకర్ల పార్కింగ్ సమస్యను కూడా త్వరలో పరిష్కరించి, ట్యాంకర్లను ప్రత్యామ్నాయ ప్రదేశానికి తరలించే చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 276 డివిజన్ కాంగ్రెస్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, మద్ది నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, గుడూరు మురళీకృష్ణ, యుగేందర్ రెడ్డి, ఆనంద్, గవాస్కర్, స్థానికులు శ్రీకాంత్, మధు, రాజు, శ్రీలత, శ్రీనివాస్, సత్య, రాజేష్ పాల్గొన్నారు.

కుర్చీ తాత మహ్మద్ పాషా మృతి..

-అభిమానుల్లో విషాదం

సంజీవరెడ్డి నగర్, మే 21, ప్రభాతవార్త: సోషల్ మీడియాలో కుర్చీ మడతపెట్టి.. డైలాగ్‌తో విపరీతమైన గుర్తింపు తెచ్చుకున్న మహ్మద్ పాషా ఇకలేరు. తన ప్రత్యేక మాటతీరు, వినూత్న శైలితో లక్షలాది మందిని అలరించిన ఆయన మృతి అభిమానులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. నగరంలోని కృష్ణకాంత్ పార్కులో వాకింగ్ చేస్తుండగా మహ్మద్ పాషా ఆకస్మికంగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించినప్పటికీ వైద్యులు ప్రాణాలు కాపాడలేకపోయారు. జవహర్ నగర్ సాయిబాబా ఆలయం సమీపంలో నివాసముంటున్న మహ్మద్ పాషా సోషల్ మీడియాలో కుర్చీ తాతగా విపరీతమైన ప్రజాదరణ పొందారు. సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన ఆయన వీడియోలు ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే అభిమానులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహ్మద్ పాషా ఆత్మకు శాంతి చేకూరాలని వాయిస్ ఆఫ్ ది పీపుల్ న్యూస్ తరఫున ఘన నివాళులు అర్పించారు.

నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి



అంబర్‌పేట డిప్యూటీ తాహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న జేఏసీ నేతలు

హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:

నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని అంబర్‌పేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నేత రూబీ స్టీవెన్‌సన్ కోరారు. ఈమేరకు గురువారం అంబర్‌పేట డిప్యూటి తహసీల్దార్‌ను జేఏసీ ప్రతినిధులు కలిసి, వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్టీవెన్‌సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి ఏర్పాటు చేసిన కేకే కమిటీ పార్టీలకు అతీతంగా నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లభించే విధంగా పనిచేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలను సేకరించి, కుల మతాలకు అతీతంగా అందరికీ ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా కమిటీ పనిచేయాలని సూచించారు. అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లు నిజమైన ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25వేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డు, గుర్తింపు పత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు వర్మాల శ్రీకాంత్, రవీందర్, భాను, దాస్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయం : మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జితేందర్‌నాథ్

అల్వాల్, మే 21 ప్రభాతవార్త: ప్రణాళికాబద్ధంగా సమస్యలను పరిష్కరిస్తున్నామని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఎంఇఎస్ కాలనీలో 33 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ ప్రారంభించారు. కాలనీ వాసులు సొంత నిధులుతో గతంలో యుజిడి పనులు పూర్తి చేసుకున్నారు. సిసి రోడ్డు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానికులు జితేందర్‌నాథ్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, దిడ్ల స్వామి, శ్రీశైలం యాదవ్, దేవా, బబ్లూ ఇతరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు నిర్ణయం సహేతుకమైనదే : పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, మే 21, ప్రభాతవార్త: జనగణనలో కులాల వారీగా వివరాల సేకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం సహేతుకమైనదేనని, సుప్రీం కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా మార్గదర్శకమవుతుందని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయితీ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం కవాడిగూడలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత దేశ పరిస్థితుల్లో కుల గణన అనివార్యమేనని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం వారికి అందించాల్సిన సంక్షేమ పథకాల ఫలాలు వారికి అందటానికి ప్రభుత్వాలు విధానపరమైన సంక్షేమ నిర్ణయాలు తీసుకోవటానికి కులగణన జరగాల్సిందేనని స్పష్టం చేశారు. కులాల మధ్య వైషమ్యాలు తొలగి, శాంతియుత సహజీవనమే మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారని, వారి ఆశ నెరవేరినప్పుడే ప్రజాస్వామ్యం ప్రణమిల్లుతుందని తెలిపారు.

పార్టీ అప్పగించిన భాద్యతలను నెరవేరుస్తా : ప్రభు పూజారి

రామచందర్ రావును సత్కరిస్తున్న ప్రభు పూజారి..

కార్వాన్, మే21(ప్రభాతవార్త) భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా ప్రభు పూజారి రెండేవ మారు నియమితులైన సందర్భముగా ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ తో కలసి బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతతో పూర్వకంగా శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ప్రభు పూజారి మాట్లాడుతూ.. పార్టీ తనపై గల నమ్మకంతో అప్పగించిన భాద్యతలను త్రికరణ శుద్ధితో నెరవేరుస్తానని తెలిపారు.

తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ దర్శన్

కార్వాన్, మే21(ప్రభాతవార్త) బిజెపి జీయగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్, జీయగూడ ఇమంపురా నవ భారత సంఘం మాజీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ, బీజేపీ నాయకులతో తుల్జా జాపూర్ లోని తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశిస్సులు పొందినారు. ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ.... తులాజాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందని, జీయగూడ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మురళి, నిఖిలేష్, ఎన్. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

గద్వాల విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ బిసి హక్కుల పరిరక్షణ సమితి నేతలు

ముషీరాబాద్, మే 21, ప్రభాతవార్త: రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన గద్వాల విజయలక్ష్మికి తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఏ. భాగయ్య, రాష్ట్ర కోశాధికారి అంబటి సుధాకర్ గంగపుత్ర తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. గురువారం వారు మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమెను కలసి, పూలబొకే అందచేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ మహిళలకు అన్యాయం జరగకుండా నూతనంగా పదవీ బాధ్యతలు ఛైర్మన్‌తో పాటు కమీషన్ సభ్యులు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి హక్కుల పరిరక్షణ సమితి నేతలు నర్సింహ, గడప శ్రీహరి, ఎం.ఎస్. నరహరి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని మరిచిన కాంగ్రెస్ నేతలు

-రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ నాయకులు లేరా?

-పదవుల కోసం పాకులాడే నేతలకు పార్టీ అధినేత వర్ధంతి గుర్తుకు రాలేదా!

అత్తాపూర్ మే 21, ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు చర్చనీయాంశంగా మారింది. రాజేంద్రనగర్ సర్కిల్లో ఏడు డివిజన్లో కాంగ్రెస్ నాయకులు వివిధ పదవులు అనుభవిస్తున్నారు. ఇటీవల నామినేటెడ్ పదవులను సైతం పొందారు.. అయినా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది. స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కాంగ్రెస్ నాయకులకు తెలియదా... తెలిసిన ఎందుకు నిర్వహించాలని మర్చిపోయారా అని పలువురు చర్చించుకుంటున్నారు. కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు... ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సైతం రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించకపోవడం బాధాకరమని పలువురు విశ్లేషకులు అంటున్నారు. పదవులు, ప్రజా ప్రతినిధులుగా ఎన్నో కాంగ్రెస్ పార్టీ నుండి అనుభవించి పార్టీ దేశాదినేతకు నివాళులు అర్పించకపోవడం విశేషంగా మారింది.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

సంక్షిప్త టెండర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నం. 9/EE/Cir.40/SBZ/GHMC/2026-27, తేదీ: 21.05.2026, క్ర.సం.1, నిట్ నం.: పైన పేర్కొన్నది. పని పేరు: 2 నం.ల సివిల్ పనులు. అంచనా మొత్తం: 29.35 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ / చివరి తేదీ & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 22.05.2026 మ.3.00 గం. వద్ద. డౌన్‌లోడ్ ముగింపు తేదీ: 25.05.2026 మ.3.00 గం. బిడ్ తెరచుట: 25.05.2026 మ.3.15 గం. వద్ద. కార్యాలయం పేరు, చిరునామా & సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-40, GHMC, 7995007437.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం.40, GHMC

DIPR.No.2810-PP/CL/Advt/1/2026-27, తేదీ: 21.05.2026

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.11/SE(STSQM)/HQ/CMC/2026-27 (5వ పిలుపు) తేదీ: 21.05.2026, నిట్ నం. 08(1)/SE(STSQM)/HQ/CMC/2026 (5వ పిలుపు) పని యొక్క కేటగిరీ: నీటి గుర్రపుడెక్క నిర్మూలన. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 62.60. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / చివరి తేదీ & సమయం: 22.05.2026 ఉ.11.30 గం. వద్ద. 25.05.2026 ఉ.11.30 గం. వద్ద. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: SE, STSQM, HQ, CMC 9063836124.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, STSQM, HQ, CMC

DIPR.No.2824-PP/CL/Advt/1/2026-27, తేదీ: 21.05.2026

బస్తీలలో కలుషిత నీటి సరఫరా...

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

కలుషిత నీటిని చూపుతున్న తిరుమల్ రెడ్డి

హయత్ నగర్, మే 21 ప్రభాతవార్త : హయత్ నగర్ పాత గ్రామంలోని నక్క బస్తీ, రజక బస్తీలలో మూడు నెలలుగా కలుషిత తాగునీటి సరఫరా జరుగుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు మురికిగా, దుర్వాస నతో తాగడానికి వీలు లేకుండా సరఫరా అవుతోందని దీనివల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని బస్తీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లో ప్రెషర్ సమస్య – మోటార్ల వాడకం లోప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. కొంతమంది మోటార్లు పెట్టి నీటిని లాగేయడం వల్ల, మిగతా వారికి నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది. మూడు నెలల నుంచి జలమండలి అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే అధికా రులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి చర్యలు : సామ తిరుమల రెడ్డి, మాజీ కార్పొరేటర్. మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి గురువారం రజక బస్తీలో పర్యటించారు. కలుషిత నీటిని, లోప్రెషర్ సమస్యను ఆయన పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన బస్తీ ప్రజలకు హామీ ఇచ్చారు.

ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు : ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్

మలక్ పేట ఫైర్ స్టేషన్ వద్ద అక్రమ నిర్మాణాలను తొలగింపచేస్తున్న చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి, సైదాబాద్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు

మలక్ పేట, మే 21, ప్రభాతవార్త: ఫుట్ పాత్ లను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపడుతామని ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మలక్ పేట ఫైర్ స్టేషన్ చౌరస్తా నుంచి అక్బర్ బాగ్ చౌరస్తా వరకు ఫుట్‌పాత్ లపై అక్రమంగా ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాలు, స్టాళ్లను ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ ఏసీపీ చంద్ర కుమార్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసులు కూల్చివేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి, సైదాబాద్ ,ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ లతో పాటు మలక్ పేట ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

జిఆర్ కరుణాకర్‌కు ఘన నివాళి

జీఆర్ కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు నిరంజన్ యాదవ్, రామ్ కోటేశ్వరరావు, లింగాల హరి గౌడ్, చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, మే 21, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ బిజెపి మాజీ అధ్యక్షుడు జి ఆర్ కరుణాకర్ సంతాప సభ కార్యక్రమాన్ని మలక్ పేట లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ కోటేశ్వరరావు, లింగాల హరి గౌడ్ చౌకి రవికుమార్ తదితరులు విచ్చేసి జి ఆర్ కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీ ఆర్ కరుణాకర్ చేసిన సేవలు మరువలేను అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజారావు గౌడ్, రాజు ముదిరాజ్, ఎం. రాజ్ కుమార్, చౌకి రేవంత్, ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి దివంగత రాజీవ్‌గాంధీ కృషి ఎనలేనిది



రాజీవ్‌గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎంసి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, మే 21 ప్రభాతవార్త: దేశాభివృద్ధికి మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ చేసిన కృషి ఎనలేనిదని హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ విప్లవానికి దివంగత రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యానికి పునాది వేయడం జరిగిందన్నారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి

రాజీవ్‌గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కుంట భీమార్జున్ రెడ్డి, రవి రాజ్, కుంట సంతోష్ రెడ్డి

సైదాబాద్, మే 21 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట సంతోష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఐఎస్ సదన్ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి యాకుత్‌పుర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రవి రాజ్, టిపిసిసి మాజీ కార్యదర్శి కుంట భీమార్జున్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిశాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు మణికంఠ, ప్రధాన కార్యదర్శి రవి నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు ఎన్.దాస్, డిసిసి సెక్రటరి డి.కృష్ణ, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు రఘుపతినాయుడు, లక్ష్మణ్, దేవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి సర్కిల్ అక్రమ నిర్మాణాల అడ్డా

-టౌన్ ప్లానింగ్ నిర్లక్ష్యం...
-బహుళ అంతస్తుల భవనాలతో ప్రజలకు పెరుగుతున్న ఇబ్బందులు



నేరేడ్‌మెట్ మే 21,ప్రభాతవార్త : మౌలాలి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ కట్టడాల వ్యాపారం యథేచ్ఛగా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వాయుపురి పరిధిలోని రోహిణి కాలనీ, టెలికాం కాలనీ, వినోబానగర్, బండచెరువు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నివాస గృహాలకు మాత్రమే అనుమతులు తీసుకొని, అనంతరం మూడు నుంచి నాలుగు అంతస్తుల వరకు భవనాలను నిర్మించడం సాధారణంగా మారిందని కాలనీవాసులు చెబుతున్నారు. సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టడంతో రహదారులు కుచించుకుపోతున్నాయి. పార్కింగ్ స్థలాలను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల కాలనీల్లో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. బండచెరువు ప్రాంతంలోని సింహాద్రినగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రౌండ్ ప్లస్ మూడు అంతస్తుల భవనం నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇదే ప్రాంతంలో మరికొంత మంది కూడా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజాసంఘాల నాయకులు అంటున్నారు. అక్రమ నిర్మాణాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతింటోందని, వర్షాకాలంలో నీటిమునిగే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెట్‌బ్యాక్‌లు లేకుండా కట్టడాలు నిర్మించడం వల్ల అగ్ని ప్రమాదాలు, భూకంపాల వంటి అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం కష్టసాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. అనుమతులకు మించి నిర్మించిన భవనాలు భద్రతాపరంగా కూడా ప్రమాదకరమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకుండా కార్యాలయాలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది సిబ్బంది అక్రమ నిర్మాణాల యజమానులతో కుమ్మక్కై భారీగా లంచాలు తీసుకుంటున్నారన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మౌలాలి సర్కిల్ అక్రమ నిర్మాణాల కేంద్రంగా మారిందని ప్రజా సంక్షేమ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించి వెంటనే కూల్చివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవన నిర్మాణ నిబంధనలను కచ్చితంగా అమలు చేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాలని కోరుతున్నారు.

నకిలీ బిటి3 పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు

-600 కిలోల నిషేధిత విత్తనాల స్వాధీనం.. నలుగురు అరెస్ట్

నేరెడ్‌మెట్,మల్కాజిగిరి కమిషనరేట్ మే 21 (ప్రభాతవార్త): తెలంగాణ రైతులను మోసం చేస్తూ నకిలీ బీటీ3 పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి విక్రయించేందుకు యత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఎస్‌వోటీ ఎల్‌బీనగర్ జోన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని సుమారు 600 కిలోల నిషేధిత బీటీ3 పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ఎస్‌వోటీ కె. మనోహర్, ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ బి. అనురాధ ఐపీఎస్, అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్ పర్యవేక్షణలో ఎస్‌వోటీ ఎల్‌బీనగర్ బృందం వ్యవసాయ శాఖ అధికారులు, హయత్‌నగర్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించింది. విశ్వసనీయ సమాచారంతో పెద్దంబర్ పేట్‌లోని పిస్తా హౌస్ హోటల్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న రెండు వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టాటా నెక్సాన్ కారు, మహీంద్రా బొలెరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న 10 గోనె సంచుల్లో ఉన్న 600 కిలోల నకిలీ బీటీ3 పత్తి విత్తనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు నాలుగు చక్రాల వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. అరెస్టయిన వారిని చలివెందుల రాజారాం, గోస స్వామి దాను, అనుముల మల్లేశ్వరయ్య, కందాల చిన్న ఓబులేసుగా గుర్తించారు. పరారీలో ఉన్న రామ్‌మోహన్ రెడ్డి అనే వ్యక్తితో కలిసి నంద్యాల జిల్లా నుంచి తెలంగాణకు నకిలీ విత్తనాలను తరలించి రైతులకు అధిక దిగుబడి వస్తుందని నమ్మబలికి విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల్లో రాజారాం గతంలో "హరి ప్రియా సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్" వ్యాపారం నిర్వహించగా, గోస స్వామి దాను ఇప్పటికే నకిలీ విత్తనాల కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు పైలట్ వాహన డ్రైవర్‌గా వ్యవహరించి పోలీసు తనిఖీల నుంచి తప్పించుకునేందుకు సహకరించగా, ఇంకొకరు బొలెరో వాహనంలో విత్తనాలను తరలించినట్లు గుర్తించారు. నిందితుల వద్ద ఎలాంటి లైసెన్సులు, బిల్లులు, రవాణా అనుమతులు, స్టాక్ రిజిస్టర్లు లేకపోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇలాంటి నకిలీ, నిషేధిత విత్తనాల వాడకం వల్ల పంటల దిగుబడి తగ్గిపోవడం, మొలకలు సరిగా రాకపోవడం, రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. రైతులు అప్రమత్తంగా ఉండి నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాపై విశ్వసనీయ సమాచారం అందించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

జిహెచ్ఎంసిలో విలీనమైన బడంగ్‌పేట్, మీర్‌పేట్‌ల సమస్యలు పరిష్కరించండి

-మంత్రి శ్రీధర్‌బాబుకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వినతి

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రాలు ఇచ్చి సమస్యలు వివరిస్తున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మే 21 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించి కొన్ని నెలల క్రితం జిహెచ్ఎంసిలో విలీనమైన బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలను స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆమె ఆయా ప్రాంతాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో మంత్రిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మీర్‌పేట్, జిల్లెలగూడ ప్రాంతాల్లో ప్రజలకు భారమైన అధిక ఇంటి పన్నులను తగ్గించాలని అదే విధంగా బడంగ్‌పేట్, అల్మాస్‌గూడలలో ఓపెన్ జోన్‌లను ఎత్తివేయాలని ఆమె మంత్రిని కోరారు. బడంగ్‌పేట్ పరిధిలో 33 కెవి హైటెన్షన్ విద్యుత్ లైన్ సమస్యను మంత్రి దృష్టికి తెచ్చారు. ట్రాఫిక్ రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బాలాపూర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. జిహెచ్ఎంసిలో విలీనమైన ఈ ప్రాంతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున స్విమ్మింగ్ పూల్‌ను నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రేటర్‌లో మాదిరిగానే ఈ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి 20వేల లీటర్ల ఉచిత మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. అయితే సబితా ఇంద్రారెడ్డి వినతికి స్పందించిన శ్రీధర్‌బాబు తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న వృద్ధ దంపతులను బెదిరించి..

-4 తులాల బంగారు గొలుసు అపహరణ

అబ్దుల్లాపూర్ మెట్, మే, 21, ప్రభాతవార్త : అక్రమంగా ఇంట్లోకి చొరబడిన దుండగుడు ఇంట్లో నిద్రిస్తున్న దంపతులను బెదిరించి మహిళ మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు ను అపహరించుకుపోయిన ఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన బొడిగె దర్శన్ , భారతమ్మ దంపతులు బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఓ వ్యక్తి అక్రమంగా ఇంట్లోకి చొరబడి ఇద్దరు దంపతులను భయభ్రాంతులకు గురిచేసి భారతమ్మ మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించు పోయాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు సేకరించుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాజీవ్ గాంధీ విగ్రహాల నివాళులర్పిస్తున్న పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేట్ ఎజిఆర్ కాలనీ, రోమా ఎన్‌క్లేవ్-2లలో ఓపెన్ జోన్ ఎత్తి వేయాలని కోరుతూ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పిస్తున్న స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు భీమిడి జంగారెడ్డి

ఎప్‌సెట్ టాప్ ర్యాంకర్ రుషికి ఎంపి ఈటల సత్కారం

ఉప్పల్, మే 21 ప్రభాతవార్త : తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో అత్యంత ప్రతిభను కనపరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సాధించిన చిలుకానగర్ డివిజన్‌కు చెందిన విద్యార్థిని మల్లాది రుషిని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిభకు స్థాయి,అంతస్తు, హోదా ఇవేవీ ముఖ్యం కాదని, సాధించాలనే తపన, ఆకాంక్ష పట్టుదల ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించి పెడతాయని నిరూపించిన విద్యార్థిని రుషి అని కొనియాడారు. విద్యార్థిని రుషి ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. తెలంగాణ లోని విద్యార్థులు విద్యార్థిని రుషిని ప్రేరణగా తీసుకొని తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు తెలంగాణ సంపత్, గోనె శ్రీకాంత్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సిటి స్కాన్ అందుబాటులోకి తేవాలి

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చింతల రవికుమార్

వనస్థలిపురం మే21 ప్రభాతవార్త వనస్థలిపురం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవి కుమార్ గుప్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో సిటీ స్కాన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్‌తో ఫోన్‌లో మాట్లాడి, సిటీ స్కాన్ పరికరాన్ని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కొలిశెట్టి సంజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాగోని శ్రీధర్ గౌడ్, గడలా రాజు, ఆనందరాజ్ , శక్తి కిషోర్, కిషోర్ కుమార్, వంశీ తదితర బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి : శ్రీనివాస్

రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు బొట్టు శ్రీనివాస్, శ్యామ్ రావు గోపాల్ తదితరులు

మలక్ పేట, మే 21, ప్రభాతవార్త: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దిల్ షుక్ నగర్ మారుతి మందిర్ ధర్మకర్త బొట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సందర్భంగా రాజీవ్ యూత్ కమ్యూనిటీ హాల్లో అస్మాన్ ఘాడ్ డివిజన్ యూత్ కమిటీ అధ్యక్షుడు రాజు, కే. శ్యామ్ రావు, డి గోపాల్ తదితరులతో కలిసి బొట్టు శ్రీనివాస్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. సన్నీ, బి. గగన్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణ పనుల పరిశీలన

మల్కాజిగిరి మే 21 ప్రభాతవార్త: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ సూచనల మేరకు మహేంద్ర హిల్స్ లో 14 కోట్ల 95 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న నిర్మాణ పనులను గురువారం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల సునీత యాదవుల కృషితో మహేంద్ర హిల్స్ లోని రిజర్వాయర్ మంజూరు అయిందని రామ్ యాదవ్ తెలిపారు. రిజర్వాయర్ పనులు ప్రారంభమయ్యాయని వేగవంతంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు రిజర్వాయర్ పూర్తయితే గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు మల్కాజ్గిరి సర్కిల్లోని వివిధ ప్రాంతాలకు షష్యశ్యామలంగా మంచినీరు ఇంటింటికి సరఫరా అవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్, నగేష్ గౌడ్, కావలి శ్రీనివాస్, మల్లేష్, అనిల్, మర్రి శీను, వెంకటరమణ, శంకర్, సాయిబాబా, భరత్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కబడ్డీ మాజీ నేషనల్ ప్లేయర్ కోలన్ ప్రభాకర్‌గౌడ్, టిఆర్ఎస్ నాయకుడు కోలన్ చంద్రశేఖర్‌ఆజాద్ ఆధ్వర్యంలో గురువారం నాగోల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పిఎంఎస్ఆర్ఐ జడ్పిహెచ్ఎస్ డిస్టిక్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచి అన్ని విషయాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, బద్దం నరేందర్‌గౌడ్, బద్దం శ్రీధర్‌గౌడ్, రావుల రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మౌలాలిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కె శ్రీనివాస్,చంద్ర శేఖర్, సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,సత్యమూర్తి, వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్,సంపత్ గౌడ్, బాబు సత్యనారాయణ, వెంకన్న చుంకూ శ్రీనివాస్,మంద భాస్కర్,చందు, ఫరూక్ భాయ్,బ్రహ్మయ్య, రామకిష్ణ, షకీల్,చరణ్ జిత్ గౌడ్, సయ్యద్ మబ్బు, తదితరులు పాల్గొన్నారు

రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళులు

రాజీవ్ గాంధీ విగ్రహం ధన్యవాదాలు అర్పిస్తున్న లింగాల కిషోర్‌గౌడ్, కే.శశిధర్‌రెడ్డి, షరీఫ్

ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త: దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్, చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపేట చౌరస్తాలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి, యువత ఉపాధి కోసం రాజీవ్‌గాంధీ అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు బద్దుల వేణుగోపాల్‌యాదవ్, శరత్‌యాదవ్, ఎల్బీనగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రానాసింగ్, నాయకులు బొగ్గరపు వరుణ్, కృష్ణారెడ్డి, జహంగీర్‌గౌడ్, కొత్తపేట డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, సాయి, జావిద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్ విజేత హరిప్రియకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సత్కారం

కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ కనబర్చిన హరిప్రియను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మే 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన ఉప్పల్‌కు చెందిన తెలగవాపు హరిప్రియను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. రంగారెడ్డి జిల్లా కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మేడ్చల్ జిల్లాకు చెందిన హరిప్రియ 60 కేజీల విభాగంలో పాల్గొని మొదటి స్థానం సాధించింది. దీంతో గురువారం ఆమెను ఎమ్మెల్యే కలిసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్, ఇతర నేతలు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

రామంతాపూర్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

రామంతాపూర్, మే 21 ప్రభాతవార్త : స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం రామంతాపూర్‌లో ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశానికి పునాదులు వేసిన మహానేత అని కొనియాడారు. కంప్యూటర్ విప్లవం, టెలికాం విప్లవం, పంచాయతీరాజ్ వ్యవస్థ, 18 ఏళ్లకే ఓటు హక్కు తదితర పథకాలు రాజీవ్‌గాంధీ దార్శనికతకు నిదర్శనమన్నారు. యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి. ఆయన ఆశయాల సాధన కోసం మనమందరం పని చేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ గారి కలల భారతదేశాన్ని నిర్మించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, బి.సుధాకర్‌రెడ్డి, ఆకారపు అరుణ్, జలీల్‌పాషా, ఆకిటి ఆగంరెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, ములకపల్లి రాజేష్, లింగంపల్లి రామకృష్ణ, సందీప్, గణేష్‌నాయక్, పూస సత్తయ్య, కొంపల్లి బాలరాజు, విజయ్‌కుమార్, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తిని తీరుస్తున్న మెకానిక్



షాపు ముందు కూల్ క్యాన్ల మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేసి దాహార్తిని తీరుస్తున్న మెకానిక్ తూళ్ళ హరిబాబు గౌడ్

సరూర్‌నగర్, మే 21 ప్రభాతవార్త: మండు వేసవిలో దాహంతో అల్లాడుతున్న వారి దప్పికను తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు ఓ మెకానిక్. మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా సమీపంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ పక్కనే చాలా సంవత్సరాల నుండి శ్రీ అయ్యప్ప బైక్ మాస్టర్ పేరిట మెకానిక్ షాపును ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్న బాలాపూర్ నివాసి తూళ్ళ హరిబాబు గౌడ్ ప్రతి వేసవి కాలంలో తన షాపు ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నారు. తన స్వంత డబ్బులతో గత కొన్ని సంవత్సరాలుగా ఆయన వేసవి కాలంలో తన షాపు ముందు కూల్ క్యాన్ల ద్వారా చల్లని నీటిని అందిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. ప్రతి వేసవిలో మండుతున్న ఎండలకు గొంతెండుతున్న ప్రయాణికులు, పాదచారుల కోసం ఆయన తన షాపు ముందే టేబుళ్ళు ఏర్పాటు చేసి ప్రతి రోజు దాదాపు 20 కూల్ క్యాన్ల ద్వారా చల్లని మినరల్ వాటర్ అందిస్తుండడం గమనార్హం. చాలా ప్రాంతాల్లో మొక్కుబడిగా చలివేంద్రాల పేరిట కొందరు ఏర్పాటు చేసి సరిగ్గా నిర్వహించని ఈ రోజుల్లో ఆయన తన షాపు ముందే ప్రతి రోజూ పరిశుభ్రమైన చల్లని నీరును అందిస్తుండడం విశేషం. కేవలం సాటి మనుష్యుల పట్ల మానవతా దృక్పథం, సేవా భావంతోనే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎండా కాలంలో దప్పిక తీరుస్తున్నట్లు హరిబాబు స్పష్టం చేశారు.